ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY

జగిత్యాల

జిల్లా వార్తలు

5★★

శుక్రవారం 30 ఆగస్టు 2024

రుణమాఫీ చేయాలంటూ రైతుల ఆందోళన 8లో..

క్రీడల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి 8లో..



ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్(ఫైల్)

విజృంభిస్తున్న విష జ్వరాలు

- ఎంతకూ తగ్గని టెంపరేచర్
- ఒళ్లు నొప్పులు, దగ్గు, జలుబుతో ప్రజల ఇబ్బందులు
- ప్రతి ఇంటా జ్వర బాధితులే
- నియంత్రణ చర్యల్లో అధికారగణం

జగిత్యాల అర్బన్, ఆగస్టు 29: వాతావరణం మారిన క్రమంలో వివిధ రకాల వ్యాధులు రావడం సహజం. వర్షాకాలం ఆరంభమైన తర్వాత అపరి శుభ్ర వాతావరణం, వర్షపు నీరు నిలిచి దోమలు విజృంభించి వ్యాధులకు కారణం అవుతాయి. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితి గతం కన్నా భిన్నంగా ఉండగా, వ్యాధులు విచిత్రంగా కనిపిస్తున్నాయి. వైద్యులు కూడా జ్వరపీ డితులు చెప్పే లక్షణాలను చూసి విస్తుపోతున్నారు. జ్వరం వచ్చాక చాలా మందిలో బ్లడ్ ఇన్‌ఫెక్షన్, ఒంటి నొప్పులతో బాధ పడుతున్నట్లు సమా చారం. ఒకేసారి అన్ని రకాల సమస్యలు తలెత్తుతుండడంతో జనం భ యాందోళనకు గురవుతున్నారు. అధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో ఇప్ప టి వరకు 207 డెంగీ కేసులు నమోదు అయినట్లు వైద్య శాఖ అధికారులు పేర్కొంటున్నారు. జ్వరాల బారిన పడిన వారి 678 మంది అని అధికారిక లెక్కలు చెప్తున్న క్షేత్రస్థాయిలో ప్రతి ఇంట్లో ఒకరిద్దరు మంచాన పడుతు న్నారు. అధికారుల దృష్టికి రాని కేసులు వందల సంఖ్యలో ఉండగా, వారు ప్రైవేట్ హాస్పిటల్‌లో వైద్యం నిమిత్తం క్యూ కడుతున్నారు. జ్వరపీడితుల తాకిడితో ప్రైవేట్ హాస్పిటల్స్ కిక్కిరిసిపోతున్నాయి. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో బెడ్స్ దొరకడం కష్టతరంగా మారింది.

● పడిపోతున్న రక్తకణాలు..

తీవ్రమైన జ్వరంతో ఆసుపత్రులకు వెళ్తున్న వారిలో చాలా మందికి బ్లడ్ ఇన్‌ఫెక్షన్ అయినట్లు పరీక్షల ద్వారా తెలుస్తుంది. కొందరికి ఇన్‌ఫెక్షన్ తగ్గేందుకు అవసరమైన వైద్యం చేస్తుండగా, మరికొందరికి ప్లేట్‌లెట్స్ పడి పోతున్నాయి. అలాంటి వారిని ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని చికిత్స అంది స్తున్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో సంక్రమిస్తున్న వ్యాధులను చూసి ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వైరస్ లేక వైరల్ ఫీవర్‌ల అనేది డాక్టర్‌లకు అంతుచిక్కడం లేదని సమాచారం.

● మందులు వాడినా ఫలితం అంతంతే...

జ్వరాల బారిన పడిన వారిలో చాలామంది ఒంటి నొప్పులతో పాటు జలుబు, దగ్గుతో బాధ పడుతున్నారు. ఎన్ని మందులు వాడినా ఫలితం లేకుండా పోతోంది. కొంతమంది వైద్యులు ఇచ్చిన మందులు వాడుతూనే ఆరోగ్య చిట్కాలు సైతం పాటిస్తున్నారు. అయినా ఒళ్లు నొప్పులు, దగ్గు, జ లుబు తగ్గడం లేదు. కొందరికీ 102 డిగ్రీల జ్వరం ఉంటుంది. అధికంగా మందులు వాడడం వల్ల సమస్యలు పెరిగే అవకాశం ఉందని బాధితులు ఆందోళనలకు గురవుతున్నారు.

● నియంత్రణకు చర్యలు ఇలా..

జిల్లాలో విషజ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో ఏ ఊరు, ఏ వాడ, ఏ ఇళ్లు చూసిన జ్వరపీడితులే కనిపిస్తున్నారు. ఎక్కడ చూసిన వైరల్ ఫీవ ర్‌ల చర్చలే జోరుగా నడుస్తున్నాయి. చిన్నా పెద్ద తేడా లేకుండా అందరినీ సీజనల్ వ్యాధులు పట్టిపీడిస్తున్నాయి. జ్వరంతో పాటు వస్తున్న ఒళ్లునొ ప్పులు, దగ్గు, జలుబు వచ్చి ఏ మాత్రం తగ్గడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురైతున్న పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ప్రజల్లో ఉన్న ఆందోళనను తొలగించేందుకు కలెక్టర్ ఆదేశాలతో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో జ్వర సర్వే చేపడుతున్నారు. దీనిలో భాగంగా వైద్య సిబ్బందిచే జిల్లాలో 2,59,845 గృహాలను సందర్శించి, గ్రామాల వారీగా 187 హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ఇందులో 10,92,973 మందికి స్క్రీ నింగ్ నిర్వహించగా, జిల్లాలో కేవలం 678 మంది మాత్రమే జ్వరంతో బా ధ పడుతున్నారని ఆరోగ్య శాఖ అధికారులు లెక్కలు చెబుతున్నారు. టీ హబ్ ద్వారా 12,937 పరీక్షలు నిర్వహించామని, జిల్లా వ్యాప్తంగా 207 డెం గీ కేసులు నమోదు అయినట్లు తెలిపారు. జిల్లా ఆరోగ్య శాఖ పేర్కొన్న జ్వ రపీడితుల లెక్కలకు, క్షేత్రస్థాయిలో జిల్లాలో మంచం పట్టిన జ్వర పీడి తుల లెక్కకు సంబంధం లేకుండా పోవడం గమనార్హం.

● ఓపీకి భారీ క్యూ ..బెడ్స్ దొరకడం కష్టతరం..

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నిత్యం వందల సంఖ్యలో జ్వర పీడితులు క్యూ కడుతున్నారు. ఓపీలతో తమ నెంబర్ వచ్చే సరికి గంటల సమయం పడుతుందని రోగుల బంధువులు పేర్కొంటున్నారు. ఆసుపత్రు ల్లో ఉన్న మందుల దుకాణాలతో, పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉండే మె డికల్ దుకాణాల్లో సైతం జనం కిక్కిరిసిన పరిస్థితి కనిపిస్తుంది. బ్లడ్ ఇన్‌ఫెక్షన్, బీపీలో, హైబీపీ, ప్లేట్‌లెట్స్ పడిపోవడం లాంటి లక్షణాలు కని పిస్తే కొన్ని ఆసుపత్రుల్లో బెడ్స్ కూడా దొరకడం కష్టం అవుతుందని వైద్యులు పేర్కొంటున్నారు.

వైద్యులు, సిబ్బంది శ్రమిస్తున్నారు

- డాక్టర్ సమియొద్దీన్, డీఎంహెచ్‌వో

జిల్లాలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రజలకు వైద్య సేవలు అందించేం దుకు క్షేత్రస్థాయిలో వైద్యులు, సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ తరుపున జిల్లాలో గ్రామాల వారీగా 187 హెల్త్ క్యాంపులు ని ర్వహించాం. అపరిశుభ్రత, వర్షపు నీరు నిలవడం, దోమల వ్యాప్తితోనే సమస్యలు తలెత్తుతున్నాయి. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న పరిస్థితుల్లో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ, తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రభుత్వ ఆస్పత్రి సేవలను వినియోగించుకోవాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్



ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రాయికల్, ఆగస్టు 29: రాయికల్ పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ప్రభు త్వ ఆస్పత్రి సేవలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని శుక్రవారం ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వార్డులలో తిరుగుతూ రోగులతో మా ట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో పలు సమస్యలు, మ రుగుదొడ్ల సమస్య సిబ్బంది తెలుపగా సమస్యను పరిష్కరిస్తామని పేర్కొ న్నారు. పలు గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు గన్నె రాజరెడ్డి, కోల శ్రీని వాస్, అచ్యుత రావు, బెక్కం తిరుపతి, చంద్రతేజ, పవన్, రమేష్, జక్కుల చంద్రశేకర్, రఘు, వేను, రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, నరేష్, డాక్టర్ శశికాంత్ రెడ్డి పాల్గొన్నారు.

పోలీసులు ప్రజలకు మరింత చేరువ కావాలి

● ఎస్పీ అశోక్ కుమార్



మల్యాల పోలీస్‌స్టేషన్ పరిశీలిస్తున్న ఎస్పీ

మల్యాల, ఆగస్టు 29: పోలీసులు ప్రజలకు మరింత చేరువ అయ్యేలా విధులు నిర్వహించాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. మల్యాల పో లీస్‌స్టేషన్‌ను గురువారం ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ పోలీస్‌స్టేషన్ వచ్చే బాధితులకు తక్షణ న్యాయం జరగాలని ఫిర్యాదు లపై తక్షణమే స్పందిస్తూ ప్రజలకు పోలీస్‌లపై భరోసా కల్పించాలని అ న్నారు. అంతకు ముందు పోలీస్‌స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసుల గురించి తెలుసుకొని సమీక్షించారు. రిసెప్షన్‌లో ఉండే సిబ్బంది ప్రతి పిటిషన్‌కు ర సీదు ఇవ్వాలని సూచించారు. పోలీస్‌శాఖ అమలు చేస్తున్న నూతన సాం కేతికతపై పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అ న్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఎస్పీ వెంట డీఎస్పీ రఘుచందర్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సీఐ నీలం రవి, ఎస్సై నరేష్‌కుమార్ తదితరులు ఉన్నారు

జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ

జగిత్యాలరూరల్, ఆగస్టు 29 : జగిత్యాల రూరల్ మండలంలోని కం డ్లపల్లి మోడల్‌స్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న పల్లెర్ల రోహిత అనే విద్యార్థిని తమిళనాడులో జరిగిన జాతీయస్థాయి అండర్-14 బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఈసందర్భంగా గురువారం విద్యార్థి నిని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నాగసుధారాణి, పీడి వినీత్, అజీమ్‌లు అభి నందించారు.

భూపతిపూర్‌ను సందర్శించిన ఎన్ఐఆర్‌డీ బృందం

రాయికల్, ఆగస్టు 29: రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామాన్ని గురువారం ఎన్ఐఆర్‌డీ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్), హైదరాబాద్ బృందం సభ్యులు సందర్శించారు. స్టడీ టూర్‌లో భాగంగా ఎన్ఐ ఆర్‌డీ కన్సల్టెంట్ సుధాకర్ రెడ్డి గ్రామ పంచాయతీలో జీపీడీపీకి సంబంధిం చిన రికార్డులను తనిఖీ చేశారు. అలాగే మీసేవ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం, స్వయం సహాయక సంఘాలను కలువడం జరిగింది. గ్రామంలో ఏర్పా టు చేసిన డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం, డ్రైనేజీ వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, ఎంపీవో సుష్మా, ఏపీ వో దివ్య, టీఏ విజయ్, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం నిలిపివేయాలని వినతి

రాయికల్, ఆగస్టు 29: మండలంలోని మైతాపూర్ గ్రామంలోని కోరుట్ల రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ గ్రామ ప్రజలు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఇందిరాగాంధీ విగ్రహం వద్ద గల పరంపోగు భూమిలో 40 సంవత్సరాల నుంచి బర్లను నిలుపుతున్నామని, ఆ భూమిలో రజక సంఘం వారు అక్రమ నిర్మాణం చేపడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే అక్రమ నిర్మా ణాన్ని నిలిపివేసి న్యాయం చేయాలని కోరారు.

పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

జగిత్యాల అర్బన్, ఆగస్టు 29: పంచాయతీ ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి అన్ని జిల్లా ల కలెక్టర్‌లను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి ఆయన అన్ని జిల్లా ల కలెక్టర్‌లతో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎ న్నికల దృష్ట్యా మండల, జిల్లా అధికారులు ప్రతి గ్రామ పంచాయతీ లో ఓటర్ల వివరాలు సరిచూడాలన్నారు. ప్రతి గ్రామంలో 600నుంచి 650 ఓటర్లు ఉన్నట్లయితే ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ బూతులు ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని ఆ ఇబ్బందులను అధిగమించే లా చర్యలు చేపట్టాలన్నారు. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసా యిదా ఓటర్ల జాబితా ప్రచురించాలని, ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13 వరకు అభ్యంతరాలను స్వీకరించాలన్నారు. సెప్టెంబరు 21న వార్డుల వారీగా తుది జాబితాను సిద్ధం చేయాలన్నారు. జిల్లా కలె క్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండేలా చేపట్టిన ఓటర్ మెర్జింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసు కుంటామన్నారు. ఈ వీడియో కా న్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్‌లు రాంబాబు, గౌతమ్‌రెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి రఘు వరణ్, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవో లు మధుసూధన్, ఆనంద్ కు మార్ తదితరులున్నారు.

రుణ మాఫీ కాని రైతుల వివరాల సేకరణ



ధ్రువీకరణ పత్రం స్వీకరిస్తున్న ఏవో

ధర్మపురి , ఆగస్టు 29 : ధర్మపురి మండలంలోని రుణ మాఫీ కాని రైతుల నుంచి వ్యవ సాయ అధికారులు గురువారం వివరాలు సేకరించారు. రేషన్ కార్డు లేకుండా రుణ మాఫీ రై తుల వివరాలు వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రారంభించారు. ధ్రువీకరణ పత్రంలో బ్యాం కు, ఆధార్ కార్డు వివరాలతో పాటు కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి పొంద పరిచారు. కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం ఇస్తున్న వివరాలు వాస్తవమే అంటూ లబ్దిదారుడి నుం చి అంగీకార పత్రాన్ని తీసుకుంటున్నారు. వారితో సెల్ఫీ దిగి యాప్‌లో పొంద పరుస్తున్నారు. కార్యక్రమంలో ఏఈవోలు సమత, అజయ్ కుమార్, నవ్య, ధరణి పాల్గొన్నారు.

కొడిమ్యాల : మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రుణ మాఫీ సౌకర్యం పొం దటానికి రేషన్ కార్డులు లేని వారి కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు గురువారం ఏవో స్వీ కరించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రుణ మాఫీ కాని వారు ఆప్‌లో నమోదు చే యటానికి రైతు వారిగా కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రాలు ఏవో కార్యాలయంలో, ఏఈ వో లకు అందించాలన్నారు. ధృవీకరణ పత్రంతో పాటుగా కుటుంబ సభ్యుల ఫొటోలు తీసి ఆప్‌లో నమోదు చేస్తామన్నారు. ఏవో వెంట ఏఈవోలు మంజుల, ప్రశాంత్, గ్రీష్మ ఉన్నారు.

పెగడపల్లి : పెగడపల్లి మండలంలోని రుణ మాఫీ కాని రైతుల నుంచి వ్యవసాయ అధి కారులు గురువారం వివరాలు సేకరించారు. రేషన్ లేకుండా రుణ మాఫీ కాని రైతుల వివ రాలు, కుటుంబాల నిర్ధారణలో భాగంగా గురువారం వ్యవసాయ విస్తీర్ణాధికారులు మం డలం లోని పలు గ్రామాలలో ఇల్లిల్లూ తిరిగి వివరాలు నమోదు సేకరించారు. ఆయా కుటుంబాలతో సెల్ఫీ దిగి వివరాలను యాప్‌లో పొందుపరిచారు. కార్యక్రమాలలో ఏఈవోలు మల్లేశం, నవీద్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి

జగిత్యాల అర్బన్, ఆగస్టు 29: సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయ వంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యు రాలు డాక్టర్ బోగ శ్రావణి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని స్థానిక దేవిశ్రీ గార్డెన్‌లో జగిత్యాల పట్టణ, రూరల్ అర్బన్ మండ లాల సభ్యత్వ నమోదుపై వ ర్క్‌షాప్ నిర్వహించారు. అనం తరం సభ్యత్వ నమోదు విజ యవంతంపై కార్యకర్తలు, నా యకులకు దిశానిర్దేశం చేశా రు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదును ప్రతి కార్యకర్త ప్ర తిష్టాత్మకంగా తీసుకోవాల న్నా రు. ప్రతి ఆరేళ్లకొక సారి సభ్య త్వ నమోదు కార్యక్రమం ఉం టుందని, సభ్యత్వ నమోదు చే యడం ప్రతి కార్యకర్త తన హ క్కు, బాధ్యతగా భావించాల న్నారు. సెప్టెంబర్ 1 నుంచి స భ్యత్వ నమోదు ప్రక్రియ దేశవ్యాప్తంగా ప్రారం భం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బాధ్యులు రాగిల్ల సత్య నారయణ, రంగు గోపాల్, నలువాల తిరుపతి, ఆముద రాజు, గంగన్న, దశర థరెడ్డి, కళావతి, అశోక్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రావణి

బహిరంగ ప్రకటన

ICICI Bank — నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) [illegible] సెప్టెంబర్ 09, 2024న ఇ-వేలం [illegible] ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ. 12:30 గం. నుండి మ. 3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. [illegible]

రుణ ఖాతా సం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదిలాబాద్-[illegible]	
664805601460	రాహుల్ రావ్ రాథోడ్
శాఖ పేరు: ఆర్మూర్	
069505011386	మేదరి బాల కృష్ణ
069505010339	[illegible]
069505004574	[illegible] మమత
శాఖ పేరు: [illegible]	
222605000119	ఆకుల ప్రదీప్ కుమార్
శాఖ పేరు: [illegible]	
222705000145	పడాల వరప్రసాద్
222705000141	చింతల గోరయ్య
శాఖ పేరు: [illegible]	
395505004791	[illegible] బాపు రావు
శాఖ పేరు: భూపాలపల్లి	
440005002043	శ్రీరాముల నాగరాజు
440005002021	బెల్లాల పోచయ్య
440005001804	మంతెన సతీష్
శాఖ పేరు: చంద్రంపేట	
220105001593	[illegible] హరిత
శాఖ పేరు: గజ్వేల్	
774105000934	[illegible] మహేందర్
774105000689	బొలుగం గిరి ప్రసాద్
774105000680	బాగాన్నగారి శ్రీనివాస్ రెడ్డి
774105000162	కోమటిపల్లి సతీష్
శాఖ పేరు: [illegible]	
431405000921	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-లంగర్ హౌస్	
236405001276	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-సైనిక్ పురి	
232105001255	మర్రిపూడి హిమవర్ష
శాఖ పేరు: హైదరాబాద్, అల్వాల్	
111705001964	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-చందానగర్	
058805006909	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-ఖైరతాబాద్	
000805027418	ఎన్ నరేందర్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్-పంజాగుట్ట	
020205007939	సయ్యద్ అమాన్ అహ్మద్

రుణ ఖాతా సం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
112405001986	[illegible]
శాఖ పేరు: [illegible]	
286305001077	చిలుకాని శోభన్ బాబు
శాఖ పేరు: [illegible], ఆంధ్రప్రదేశ్	
351405009614	[illegible]
శాఖ పేరు: [illegible]	
280805008952	[illegible]
280805006994	[illegible]
280805004243	[illegible]
శాఖ పేరు: [illegible]	
412705001645	[illegible]
412705003840	[illegible]
శాఖ పేరు: [illegible]	
069605018855	[illegible]
069605017598	[illegible] ఆనంద్ రెడ్డి
069605017624	[illegible] కుమార్
శాఖ పేరు: [illegible], తెలంగాణ	
363305003044	గుండారపు రాంబాబు
363305003140	గాజెబోయిన కృష్ణ
శాఖ పేరు: కూకట్‌పల్లి, నిజాంపేట్	
180505003029	శివ కుమార్ త్రిపాఠి
శాఖ పేరు: మహబూబ్ నగర్	
068905031812	[illegible]
శాఖ పేరు: మణికొండ, తెలంగాణ	
322205002621	[illegible]
శాఖ పేరు: [illegible]	
771905000844	[illegible]
771905000218	[illegible]
శాఖ పేరు: [illegible]	
069005023988	[illegible]
069005020157	సింగరం అరుణ కుమారి
శాఖ పేరు: [illegible]	
280605008387	[illegible]
శాఖ పేరు: మోహన్ రావు పేట	
220805001696	[illegible] శశి కుమార్
220805001629	చింతకింది శ్రావణ్‌కుమార్
శాఖ పేరు: [illegible]	
380005006827	[illegible]
380005001710	అంజయ్య ఇంద్రకంటి
శాఖ పేరు: [illegible]	
092105026901	[illegible]
753505001347	ముత్తవి హన్మంతు
శాఖ పేరు: నిజామాబాద్, [illegible]	
354705001526	సయ్యద్ తసీర్ పాషా
354705001284	[illegible]

రుణ ఖాతా సం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
749205002178	ఎల్లందుల నరేష్
749205001920	[illegible]
749205002143	[illegible]
శాఖ పేరు: [illegible]	
068305020622	[illegible]
068305019700	[illegible]
068305019593	[illegible]
068305019590	సైనీ ప్రదీప్ కుమార్
శాఖ పేరు: సంగారెడ్డి	
131205010463	[illegible]
131205006495	వీరాల జయ రాములు
131205008638	వీరాల జయ రాములు
శాఖ పేరు: సిద్దిపేట	
069105022693	[illegible]
069105022482	[illegible]
069105022432	హరీష్ కుమార్ పెద్ది
069105022439	[illegible]
069105022516	[illegible]
069105016619	గొరంటి కమలాకర్
శాఖ పేరు: [illegible]	
221105001408	[illegible]
శాఖ పేరు: [illegible]	
221205000784	[illegible]
శాఖ పేరు: సూర్యాపేట	
280705008628	మహమ్మద్ గౌస్ బాబా
280705008617	గుండగాని వెంకన్న
శాఖ పేరు: [illegible]	
132005002819	[illegible]
శాఖ పేరు: [illegible]	
222405000966	[illegible]
శాఖ పేరు: [illegible]	
395805003436	[illegible]
శాఖ పేరు: [illegible]	
020105012372	[illegible] గంగ రాములు
శాఖ పేరు: [illegible]	
083605013524	[illegible]
శాఖ పేరు: [illegible]	
069705021541	[illegible]
శాఖ పేరు: [illegible]	
368905008495	[illegible]
శాఖ పేరు: [illegible]	
400105003470	[illegible]

తేది: 30.08.2024
ప్రదేశము : మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, జయశంకర్ (భూపాలపల్లి), హనుమకొండ, జనగాం, వరంగల్, ఆదిలాబాద్, నిర్మల్, మెదక్, సిద్దిపేట, హైదరాబాద్, పెద్దపల్లి, [illegible], రాజన్న (సిరిసిల్ల), జగిత్యాల, మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, నారాయణపేట, వనపర్తి, కామారెడ్డి, నిజామాబాద్.

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KHAJA MOYINODDIN, S/O. DADA SAHEB, R/O. H.NO. 10-49/5/d, RAZVI CHAMAN, BOMMAKAL, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS " SHAIK KHAJA MOHIDDIN ", S/O. DADAA SAHEB. AS PER RELATING DOCUMENTS.

AJK-15850

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, దట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3 + 2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 9703618691, 99854 10640
జగిత్యాల :- సెల్ : 99854 11262
మెట్‌పల్లి :- సెల్ : 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

ఆంధ్రజ్యోతి లో మీ శ్రేయస్సు కోరే వారికి అందించండి...

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ ఆత్మీయులలో..
మీ సహోద్యోగులలో...
మీ కుటుంబ సభ్యులలో...
ఎవరైనా రిటైర్ అవుతున్నారా ?

అందిస్తుంది సులువైన మార్గం పదవీ విరమణ ప్రకటనలకు **25%** రాయితీ కల్పిస్తుంది

అలాంటి వారు తమ విధి నిర్వాహణలోని అనుభవాలు, సలహాలు, సూచనలు ఇచ్చి మీ అభివృద్ధికి మార్గదర్శకులై ఉంటారు. అయితే వారికి తీపి గుర్తుగా, మీ అమూల్యమైన కానుకగా ఆంధ్రజ్యోతి ద్వారా అందించండి... పదవీ విరమణ శుభాకాంక్షల అక్షర సుమాంజలులు...

ఆంధ్రజ్యోతి కార్యాలయం ప్రకటనల విభాగము


కరీంనగర్ సెల్ : 99854 11278, 99859 21353, 97036 18691, 99854 10640, పెద్దపల్లి సెల్ : 95509 00238
జగిత్యాల సెల్: 99854 11262 , మెట్‌పల్లి సెల్: 70131 42966,
వేములవాడ, సిరిసిల్ల సెల్: 99854 11063

BOX OFFICE SHIVA THANDAVAME



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30
సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.15
శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
సాయిరాం - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
7.45,11.15,2.30,6.00,9.30
సంధ్య 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00,11.15,2.30,6.00,9.30
సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.30,11.15,2.30
సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 7.45am
శాంతి 70 - నారాయణగూడ 2.00,9.00

విద్యుత్ చౌర్యం కేసులో ఒకరికి జైలుశిక్ష

కరీంనగర్ క్రైం, ఆగస్టు 29: విద్యుత్‌ను చౌర్యం చేస్తూ ట్రాన్స్‌కో విజి లెన్స్ పోలీసులకు పట్టుబడిన కేసులో పెద్దపల్లి జిల్లా అంతర్గాం మం డలం పెద్దంపేట గ్రామానికి చెందిన కాంపెల్లి శంకర్‌కు పెద్దపల్లి జిల్లా సెషన్స్ కోర్టు 14,749 రూపాయల జరిమానా లేదా 3 నెలల సాధారణ జైలు శిక్షను విధించినట్లు కరీంనగర్ ట్రాన్స్‌కో విజిలె న్స్ సీఐ ఎండీ షాదుల్లాబాబా తెలిపారు. ప్రజలు విద్యుత్ చౌర్యానికి పాల్పడవద్దని ఆయన కోరారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.20am
PVR గలేరియా - పంజాగుట్ట 10.40am
INOX జీవీకే - మదీనగూడ 11.30am
ONE MEDIA THRO GANESH BHARI 9296509333

నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.20am
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.35am
INOX జీవీకే - మదీనగూడ 10.40pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.45pm
INOX ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.15pm
MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట 1.00pm
జెపి సినిమాస్ - చందానగర్ 4.15pm
DEEPA ARTS 9133164555

నేడే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.05am
PVR గలేరియా - పంజాగుట్ట 11.15am
INOX జీవీకే - మదీనగూడ 11.00am
సినిమాక్స్ - బాలానగర్ 10.20am
MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట 3.30pm
GANESH BHARI - 9296509333

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00am
SHIVA SAI FILMS

నేడే బ్రహ్మాండమైన విడుదల



జీవీకే - మదీనగూడ 5.15pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.15pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.45am
SAB CREATIONS THRO PRK FILMS 9154578901 / 8919077130

SUPER HIT నేడే చూడండి



SHIVA SAI FILMS

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

వేములవాడ రూరల్, ఆగస్టు 29: మండలంలోని హన్మాజీపేట గ్రామంలో ఓ యువకుడు గురువారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. హన్మాజీపేట గ్రామానికి చెందిన వికృతి నవీన్(27) అనే యువకుడు పెళ్లి సం బంధాలు కుదరడం లేదని మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. ఒక్కగా నొక్క కొడుకు మృతి చెందడంతో తండ్రి శేఖర్, తల్లి లక్ష్మిలు బోరున విలపించారు. పోలీసులు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


నవీన్(ఫైల్)

మూడు రోజుల్లో 13 ఆవులు మృతి


మృతి చెందిన ఆవులు

తిమ్మాపూర్, ఆగస్టు 29: ఇటీవల పట్టుకున్న ఆవుల్లో మూడు రోజు ల్లోనే 13 మృతి చెందాయి. కొందరు అక్రమంగా తరలిస్తుండగా మం గళవారం 48 ఆవులను, బుధవారం 24ఎద్దులు, 4 ఆవులను ఎల్ఎండీ పోలీసులు వాహనాల తనిఖీల్లో పట్టుకున్నారు. పట్టుకు న్న పశువులను ఎల్ఎండీ కాలనీలో గల గిరిజా గోశాల ప్రాంగణానికి తరలించారు. ప ట్టుబడ్డ ఆవుల్లో అస్వస్థతకు గురై మంగళవారం 6, బుధవారం 4 ఆవులు మృత్యువాత పడ్డాయి. గోశాల సమీపంలోకి తరలించిన అధికారులు మాత్రం వాటి సంరక్షణను నిర్లక్ష్యం చేయడంతో గురువారం కూడా మరో 3 ఆవులు మృతి చెందాయి. మంగళవారం పట్టుకున్న ఆవులకు పశువైద్యా శాఖ అధికారులు, సిబ్బంది చికిత్స అందించారు. గోశాలకు తరలించిన ఆవులను పట్టించు కోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. పట్టుకున్న పశువులకు మేత వేయడం, నీటిని అందించడం, చికిత్స అందించడంలో నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందాయని చెబుతున్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్, మండల వైద్యాధికారి మౌనిక, సిబ్బంది గురువారం గోవులను పరిశీలించి వాటిని చికిత్స అందించారు.

మద్యం మత్తులో గొంతు కోసుకున్న యువకుడు

వేములవాడ, ఆగస్టు 29: మద్యం మత్తులో ఓ యువకుడు గొంతు కోసుకున్న సంఘటన గురువారం వేములవాడలో జరి గింది. స్థానిక జగిత్యాల బస్టాండ్ ప్రాం తంలో నివాసం ఉంటున్న మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఖాజా అనే యువకుడు మద్యం మత్తులో బీరు సీసాతో గొంతు కోసుకున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. బ్లూకోల్ట్స్ పోలీ సులు వెంటనే అక్కడకు చేరుకొని కాజాను 108లో తిప్పాపూర్‌లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం కరీంనగర్‌కు తరలించారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు పోలీసులు ఆరా తీస్తున్నారు.


గొంతు కోసుకున్న ఖాజా

రేషన్ బియ్యం పట్టివేత


స్వాధీనం చేసుకున్న బియ్యం

ముస్తాబాద్, ఆగస్టు 29: అక్రమంగా తరలిస్తున్న 26 క్వింటాళ్ల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ముస్తాబాద్ మండలం నామాపూర్ వద్ద బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా అక్రమంగా మూడు ఆటోల్లో తరలిస్తున్న 26 క్వింటాళ్ల రేషన్ బియ్యం ను స్వాధీనం చేసుకుని మూడు ఆటోలను సీజ్ చేసి, ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

ఆటోను ఢీకొట్టిన వ్యాన్

హుజూరాబాద్‌రూరల్, ఆగస్టు 29: మండల శివారులోని పెంచి కల్‌పేట సమీపం లోని అన్నదాత సీడ్స్ వద్ద కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై ఆటోను వ్యాన్ ఢీకొట్టిన ఘటన గురువారం చోటు చేసు కుంది. వరంగల్ వైపు వెళ్తున్న ఓ ఆటోను వెనుక నుంచి డీసీఎం వ్యాన్ ఢీకొట్టడంతో పలువురికి గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న బీఆర్ఎస్ యువ నాయకుడు మెలుగు పూర్ణచందర్ తన వాహనాన్ని నిలిపి 108కు సమాచారం అందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

అదుపు తప్పి ఇంటి గోడను ఢీకొట్టిన కారు


ధ్వంసమైన కారు

హుజూరాబాద్‌రూరల్, ఆగస్టు 29: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న మూల మలుపు వద్ద బుధవారం అర్ధరాత్రి ఓ కారు అదుపు తప్పి ఇంటి గోడను ఢీకొట్టింది. అదు పు తప్పిన కారు వేగంగా వచ్చి కళా శాల పక్కన ఉన్న ఇంటి మెట్లను ఢీకొట్టి నిలిచిపో యింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. బ్లూకోల్ట్స్ పోలీ సులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలను నమోదు చేసుకు న్నారు. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు మద్యం మత్తులో ఉండడం మూలం గానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీ సులు భావిస్తున్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

- రూ.3 లక్షల విలువైన ఆభరణాలు అపహరణ

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 29: ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రా మంలో ఇంటికి తాళం వేసి ఉన్న రాణవేణి దర్గవ్వ ఇంటిలో గుర్తు తెలి యని వ్యక్తులు గురువారం చోరీకి పాల్పడారు. ఇంటి తాళం పగులకొట్టి లోనికి ప్రవేశించిన చోరులు బీరువా వద్ద ఉన్న తాళాలను తీసుకుని తెరి చారు. భద్ర పరిచిన రూ 3 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణా లతో పాటు రూ10 వేల నగదును అపహరించుకుపోయారు. తిమ్మాపూ ర్‌లోని దర్గవ్వ తన సమీప బంధువు ఇటీవల మృతి చెందడంతో మూడు రోజుల కిందట ఇంటి కి తాళం వేసి వెళ్లారు. గురువారం వచ్చి చూసే సరికి ఇంటి తాళం పగులకొట్టి కనిపించింది. స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్నారు. వేలిముద్రల నిపుణులు నమూనాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు వివరించారు.

ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు..

ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్ ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తి సామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)
శ్రీరాంసాగర్	7,534	4,375	80.5	59.766
ఎల్లంపల్లి	2,061	8,730	20.175	16.740
మిడ్ మానేరు	6,300	21,000	27.54	16.43
ఎల్ఎండీ	14.839	239	24.034	10.663

రౌడీ షీటర్లు సత్‌ప్రవర్తనతో నడుచుకోవాలి

- సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ, ఆగస్టు 29: రౌడీ షీటర్లు సత్ ప్రవర్తనతో నడుచుకొని జీవితాలను సరిదిద్దుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్ ఆవరణలో వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్, వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్, బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు నేరాలలో నిందితులుగా ఉండి రౌడీషీట్లు, హిస్టరీ షీట్లు ఉన్న వారికి ఎస్పీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు అధికారులు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని, హాజరుకాని పక్షంలో వారిని బైండోవర్ చేస్తామన్నారు. రౌడీ, హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్స్‌ను తొలగించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని, గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు మారుతి, పృథ్వీందర్ గౌడ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ చేస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

మున్సిపాలిటీలకు కమిషనర్లను నియమించండి

- సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ

జగిత్యాల అర్బన్, ఆగస్టు 29: రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నూ తనంగా ఏర్పడ్డ మున్సిపాలిటీలకు కమిషనర్లను నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గురువారం లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీలకు కమిషనర్ల పోస్టులను మంజూరు చేయకుండా కేవలం మేనేజర్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మాత్రమే మంజూరు చేశారని తెలిపారు. దీంతో ప్రతి మున్సిపా లిటీలో కమిషనర్‌కు చెల్లించాల్సిన సాలరీ ము న్సిపల్ సాధారణ నిధుల నుంచి చెల్లించడంతో అరకొర నిధులు సమకూర్చు కునే మున్సిపాలిటీలపై ఆర్థిక భారం పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నూతనంగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ లు రాష్ట్ర వ్యాప్తంగా 84 ఉన్నాయని అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలోని రాయికల్ మున్సిపాలిటీలో సాధారణ నిధులు, కనీసం పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసుకొనేందుకు కూడా నిధులు కొరత ఉన్న పరిస్థితుల్లో ప్రతి నెలా దాదాపు రూ.2లక్షలు కేవలం మున్సిపల్ కమిషనర్ వేతనం కోసం వెచ్చించడడం బాధాకరం అన్నారు. ఈ మేరకు 84 మున్సిపాలిటీలకు కమిషనర్ పోస్టుల మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

భూ కబ్జాలకు పాల్పడుతున్న ఒకరి అరెస్ట్

వేములవాడ, ఆగస్టు 29: భూ కబ్జాలకు పాల్పడుతున్న ఒకరిని అరెస్టు చేసి రిమాండ్ తరలించామని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. గురువారం వేములవాడలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జీవనోపాధి కోసం కొంతకాలంగా వేములవాడలోని గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న సాంధారికారి వీణకు తన అత్తగారి ఊరైన జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోచివాడలో ఇల్లు ఉంది. వీణ అత్తగారు ఇల్లును అమ్మడానికి ప్రయత్నిస్తున్న తరుణంలో ఒటారికారి భూమేశ్ అనే వ్యక్తి తెలుసుకొని మాయమాటలు చెప్పి ఇంటిని తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఏఎస్పీ తెలిపారు. అనంతరం భూమేశ్ ఆ ఇల్లును 45 లక్షల రూపాయలకు ఇతరులకు అమ్మాడని తెలుసుకున్న వీణ డబ్బులు అడగగా చాలా రోజులు తిప్పించుకొని 20 లక్షలు మాత్రమే ఇచ్చాడని తెలిపారు. మిగతా డబ్బుల కోసం భూమేశ్‌ను అడుగుతున్నప్పటికీ తనకు రెండు లేదా మూడు లక్షలు ఇస్తేనే మిగతా డబ్బులు ఇస్తానని డిమాండ్ చేశాడని తెలిపారు. లేదంటే చంపుతానని కూడా బెదిరించారని పేర్కొన్నారు. వీణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరిపి భూమేశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని తెలిపారు. ఒటారికారి భూమేశ్ చేతిలో మోసపోయిన బాధితులు కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడ పరిధిలో ఉన్నారని వారు నేరుగా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి వెల్లడించారు.


మాట్లాడుతున్న ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

కోరుట్ల, ఆగస్టు 29: పట్టణంలోని పశువైద్య కళాశాల సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కోరుట్ల పట్టణం నుంచి ఫిరోజ్, ఫిరోజ్ ఖాన్ అను పశు వైద్య కళాశాల విద్యార్థులు ద్విచక్ర వాహనంపై కళాశాలకు వెలుతున్నారు. మెట్‌పల్లి మండలం కోనరావుపేట గ్రామానికి చెందిన ఎనుగు గం గారెడ్డి అనే వృద్ధుడు ద్విచక్రవాహనంపై కోరుట్లకు వస్తున్నాడు. పశువైద్య కళాశాల సమీపంలో ఉన్న రోడ్డు క్రాసింగ్ వద్ద రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గంగారెడ్డికి ఫిరోజ్‌కు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించి క్షతగ్రాత్రులను ప్రత్యేక వాహనం ద్వారా కోరుట్ల ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమం గా ఉండడంతో ఇద్దరిని మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్‌కు తరలించినట్లు తెలిసింది. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఒకరిపై కేసు నమోదు

గంభీరావుపేట, ఆగస్టు 29: గంభీరావుపేటలో డీజే సౌండ్స్ పెట్టి ప్రజలను ఇబ్బందికి గురిచేస్తున్న కామారెడ్డికి చెందిన గురిజాల చందుపై కేసు నమోదు చేసి అతని డీజే సిస్టం, ట్రాలీ ఆటోను సీజ్ చేసినట్లు ఎస్సై బి రామ్మోహన్ తెలిపారు. డీజే సౌండ్ సిస్టం ఎవరైనా పర్మిషన్ లేకుండా ఉపయోగించి ప్రజల కు ఇబ్బంది కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడి మృతి

మల్లాపూర్, ఆగస్టు 29 : మండలంలోని మొగిలిపేట గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పోతూరి శివరామకృష్ణ(30) మృతి చెందినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ గురువారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మెట్‌పల్లి మండలంలోని సత్తక్కపల్లి గ్రామానికి చెందిన పోతూరి శివరామకృష్ణ ద్విచక్ర వాహనంపై మండలంలోని ధాంరాజుపల్లికి వచ్చాడు. తిరిగి గ్రామానికి వెళ్తున్న క్రమంలో మొగిలిపేట గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న బస్సును తప్పించబోయి ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహ నం అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో శివరామకృష్ణ తీవ్ర గాయాలపా లయ్యాడు. చికిత్స కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొం దుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. శివరామకృష్ణ తండ్రి పోతూరి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రూ.7,550 పలికిన పత్తి ధర

జమ్మికుంట రూరల్, ఆగస్టు 29: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర .7,550 రూపాయలు పలికింది. గురువారం మార్కెట్ యార్డుకు తొమ్మిది మంది రైతులు 94క్వింటాళ్ల విడి పత్తి విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర 7,550, కనిష్ఠ ధర 6,900 రూపాయలు చెల్లించారు.

కారు షోరూంలో రూ.3.60 లక్షలు చోరీ

-మరో దాంట్లో దొంగతనానికి యత్నం

కరీంనగర్ క్రైం, ఆగస్టు 29: కరీంనగర్‌లో కారు షోరూంలను దొంగలు లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. బుధవారం రాత్రి దొంగలు రెండు కారు షోరూంలలో చొరబడి ఒక షోరూంలో నగదును దొంగిలించుకుపోయారు. కోతిరాంపూర్‌లోని మాలిక్ కియా షోరూం వెనుక వైపున చిన్న తలుపునకు వేసిన తాళం పగులగొట్టిన దొంగలు లోపలికి చొరబడ్డారు. అనంతరం క్యాష్‌కౌంటర్ లాకర్‌లో భద్రపరిచిన 3 లక్షల 60 వేల రూపాయల నగదును ఎత్తుకుపోయారు. బుధవారం రాత్రి 8 గంటలకు నిర్వాహకులు క్యాష్‌కౌంటర్‌లో నగదు భద్రపరచి షోరూం మూసివేసి ఇళ్లకు వెళ్లారు. షోరూం సెక్యూరిటీ సిబ్బంది గురువారం ఉదయం తాళాలు తెరచి లోపలికి వెళ్లగా వెనుక డోర్ తెరచి ఉంది. దీంతో షోరూం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డీకొండ శ్రావణ్‌కు సమాచారం అందించారు. వెంటనే షోరూం నిర్వాహకులు వచ్చి చూసేసరికి క్యాష్‌కౌంటర్‌లోని నగదు కనపడలేదు. ఈ మేరకు కరీంనగర్ ఒకటో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వేలి ముద్రలు, ఇతర ఆధారాలను సేకరించి సీసీ కెమెరాలను పరిశీలించి విచారణ జరుపుతున్నారు. కాగా కియాకారు షోరూం పక్కనే ఉన్న గ్రీన్‌హోండా షోరూంలో కూడా దొంగలు చోరీకి ప్రయత్నం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

లోన్ యాప్ వేధింపులు..

యువకుడి ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, ఆగస్టు 29: లోన్ యాప్ వేధింపులతో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోచమ్మవాడకు చెందిన గూడ సతీష్‌రెడ్డి(43) గురువారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని కరీంనగర్ రెండో టౌన్ పోలీసులు తెలిపారు. మృతుడి భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు వివరాల ప్రకారం సతీష్‌రెడ్డి 10 సంవత్సరాల నుంచి కార్లకు బ్యాంక్ రుణాలను ఇప్పిస్తూ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. నగరంలోని జ్యోతినగర్‌లో కార్యాలయం ఏర్పాటు చేసి అక్కడి నుంచి కార్లకు వివిధ బ్యాంక్‌ల నుంచి రుణాలు ఇప్పిస్తుండేవాడు. లోన్ యాప్‌ల ద్వారా సతీష్‌రెడ్డి వ్యక్తిగతంగా కొంత రుణం తీసుకున్నాడు. సతీష్‌రెడ్డి ద్వారా కొందరు బ్యాంక్‌లలో రుణాలు తీసుకున్న కస్టమర్లు బ్యాంక్‌లకు ఈఎంఐలు చెల్లించడం లేదు. మరో వైపు లోన్‌యాప్‌లో రుణ భారం ఎక్కువైంది. ఇటీవల లోన్‌యాప్‌ల నిర్వాహకులు తీసుకున్న డబ్బులు చెల్లించాలని వేధించారు. దీంతో మనస్తాపం చెందిన సతీష్‌రెడ్డి గురువారం ఉదయం తన కార్యాలయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం సతీష్‌రెడ్డిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు వెల్లడించారు. సతీష్‌రెడ్డి భార్య ఆమని ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

● పెద్దపల్లి జిల్లాలో యువకుడి ఆత్మహత్యాయత్నం

కాల్వ శ్రీరాంపూర్/ఓదెల: పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తుండ్ల శ్రీనివాస్ (27) అనే యువకుడు లోన్ యాప్ వేధింపులు భరించలేక బుధవారం అర్ధరాత్రి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తుండ్ల శ్రీనివాస్ ఫైనాన్స్, క్రెడిట్ కార్డ్, రెండు లోన్‌యాప్స్‌లో సుమారు 4,80,000 వరకు డబ్బులు తీసుకున్నాడు. డబ్బులు కట్టాలని మనీ యాప్‌వారు, ఫైనాన్స్ వారు వేధించడంతో డబ్బులు కట్టలేక మనోవేదనకు గురయ్యాడు. దీంతో బుధవారం అర్ధరాత్రి ఇంట్లో నుంచి బయలుదేరి ఓదెల మండలం కొలనూరు రైల్వే స్టేషన్ ఆవరణలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. స్థానికులు గమనించి కరీంనగర్‌కు తరలించారు. ప్రస్తుతం శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మనీ యాప్స్, ఫైనాన్స్ వేధింపుల వల్లనే శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు అతడి అన్నయ్య రాజు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై ఆకస్మిక దాడులు

సిరిసిల్ల క్రైం, అగస్టు 29: రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ గుడుంబా స్థావరాలపై గురువారం పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో దాడులు నిర్వహించిన పోలీసులు 27 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. 133 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసారు. జిల్లా వ్యాప్తంగా ఒకే రోజు 19 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహా జన్ తెలిపారు. గుడుంబా తయారీ పట్ల కఠినంగా వ్యవహ రిస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు.

వీర్నపల్లి: గుడుంబా రహిత జిల్లాగా చేయాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గురువారం తెల్లవారుజామున వీర్నపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగంపేట తండా గుడుంబా స్థావరాలపై సీఐ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో 35 లీటర్ల బెల్లం పానకం, మూడు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని గుడుంబా స్థావరాలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారుచేసిన, అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా తయారు చేస్తు న్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.


వీర్నపల్లిలో బెల్లం పానకాన్ని పారబోయిస్తున్న సీఐ శ్రీనివాస్ గౌడ్

చీటింగ్‌కి పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

సిరిసిల్ల క్రైం, ఆగస్టు 28: చీటింగ్ కేసులో సిరిసిల్ల పట్టణం పెద్దూరు గ్రామానికి చెందిన తుమ్మ విజయ్ కుమార్ (28)అనే వ్యక్తిని గురువారం అరెస్ట్ చేశామని టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. సిరిసిల్లలోని సాయినగర్‌కు చెందిన బుట్టం పద్మకు సంబంధించిన భూమిలో బోరు వేసేందుకు డబ్బులు తీసుకుని మోసం చేసినట్లు తెలిపారు. ఆ డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానని, చంపుతానంటూ బెదిరించాడన్నారు. డబ్బులు వసూలు చేసిన తుమ్మ విజయ్‌పై పద్మ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. ఈ మేరకు విజయ్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. పెద్దూర్‌కి చెందిన తుమ్మ విజయ్ అనే వ్యక్తి ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని తనకు ప్రభుత్వ అధికారులు తెలుసని ఏవైనా పనులు ఉంటే చేసి పెడుతా అని నమ్మించి ప్రజలను నమ్మించి డబ్బులు తీసుకొని మోసం చేస్తున్నట్లు తెలిపారు. డబ్బులు అడిగితే ఎస్సీ, ఎస్టీ కేసు పెడతామని, చంపుతానని బెదిరింపులకు పాల్పడుతూ బలవంతంగా డబ్బులు తీసుకుంటున్నాడని, ఎవరైనా బాధితులు ఉంటే సిరిసిల్ల టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఐ కృష్ణ సూచించారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇద్దరిని గాయపర్చిన కుక్కలు

కొడిమ్యాల, ఆగస్టు 29: మండల కేంద్రానికి చెందిన సుల్తాన్ అనే రెండేళ్ల బాలుడిపై కుక్కలు గురువారం దాడి చేసి గాయపరిచాయి. బాలుడు ఇంటి వద్ద ఆడుకుం టుండగా కుక్క దాడి చేసి కుడి చేతిపై గాయపరిచింది. అలాగే చెప్యాల గ్రామానికి చెందిన ఒక మహిళ కొడిమ్యాల గ్రామానికి రాగా ఆమెను మరో కుక్క దాడి చేసి గాయపరిచింది. దీంతో వారు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. గ్రామంలో కుక్కలు దాడి చేసి గాయపర్చడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.


గాయపడిన బాలుడు

వైభవంగా సామూహిక లక్ష బిల్వార్చన

ఓదెల, ఆగస్టు 29: పెద్దపల్లి జిల్లాలోని శైవక్షేత్రమైన భ్రమరాంబ మల్లికార్జునస్వామి క్షేత్రంలో గురువారం సామూహిక లక్ష బిల్వార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు అభిషేకాన్ని నిర్వహించిన అనంతరం హోమం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు హాజరై బిల్వపత్రిని సమర్పించి మొక్కులు చెల్లించారు. అలాగే ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు అరెల్లి మొండయ్య, బత్తుల రమేష్, మాజీ ఆలయ కమిటి చైర్మన్ ఆళ్ల రాజిరెడ్డి, మ్యాడగోన శ్రీకాంత్, చింతం మొగిలి, కర్రె కుమార్, రాపర్తి మల్లేశం, చింతం వెంకటస్వామి పాల్గొన్నారు.


ఆలయంలో అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

పూడ్చిపెట్టిన మృతదేహానికి పోస్టుమార్టం

మానకొండూర్, ఆగస్టు 29: కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని వెల్ది గ్రామంలో గురువారం రాత్రి పాతిపెట్టిన మృతదేహాన్ని వెలికితీసి వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్ది గ్రామానికి చెందిన చందుపట్ల హర్షవర్ధన్‌రెడ్డి-ప్రత్యూషలు హైదరాబాద్‌లో నివసిస్తున్నారు వీరికి 35 రోజుల క్రితం నెలలు నిండని పాప జన్మించింది. ఆ పాప అనారోగ్యానికి గురి కాగా పలు ఆసుపత్రులలో చికిత్స చేయించారు. ఆ చిన్నారి బుధవారం మృతి చెంది. మృతదేహాన్ని స్వగ్రామమైన వెల్దికి తీసుకవచ్చి రాత్రి 11. 30గంటలకు రైతులు పొలాలకు వెల్లే దారి ప్రక్కన పూడ్చిపెట్టారు. గురువారం మృతదేహం పూడ్చి పెట్టిన విషయం గ్రామంలో వ్యాపించగా అనుమానం రావడంతో గ్రామ కారోబార్ మాశం మహేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక తహసీల్దార్ రాజేశ్వరీ, సీఐ సదన్‌కుమార్, వైద్యులు గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికితీసి అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు.


పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికితీస్తున్న అధికారులు

పాము కాటుకు ఆవు మృతి

ఓదెల, ఆగస్టు 29: మండలంలోని గుండ్లపల్లి అనుబంద గ్రామం కనికాడిపల్లిలో గురువారం కొట్టే ప్రభాకర్ అనే రైతుకు చెందిన ఆవు పాము కాటుకు గురై మృతి చెందింది. తన ఇంటి సమీపంలో ఆవును కట్టేసి ఉండగా చెత్తలో నుంచి వచ్చిన విష సర్పం కాటు వేయడంతో అస్వస్థతకు గురైందని, చికిత్స కోసం సంబంధిత అధికారులకు తెలిపిన కూడా స్పందించలేదని రైతు తెలిపారు. పాలు ఇచ్చే ఆవు మృతి చెందడంతో లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

వినియోగదారులకు నాణ్యమైన

విద్యుత్ సరఫరాకు చర్యలు

- టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్

గణేశ్‌నగర్, ఆగస్టు 29: అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటున్నట్లు కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ తెలిపారు. గురువారం ఆయన అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి పనిలో అధునాతన సాంకేతిక పద్ధతులు అవలంబిస్తున్నామని అన్నారు. వినియోగదారుల పనులు ఆలస్యం కాకుండా ఈ-స్టోర్ విధానాన్ని ప్రవేశపెట్టామని, దీనిలో మొత్తం ఆన్‌లైన్‌లో జరుగుతుందన్నారు. అందువల్ల క్షేత్ర సిబ్బంది సమయం ఆదా అవుతుందని, త్వరితగతిన పనులు పూర్తి అవుతున్నాయని వివరించారు. బిల్లింగ్, కలెక్షన్, అంతరాయాలు, ఫిర్యాదుల వివరాలు కమాండ్ కంట్రోల్ లాగా ఒకటే చోట ప్రతి ఒక్కపూర్తి సమాచారాన్ని తెలుసుకొనే వీలుంటుందని ఆయన తెలిపారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఆ పోల్ నంబర్ ద్వారా లొకేషన్ మ్యాపింగ్ తెలుసుకొని వెంటనే సిబ్బంది అక్కడికి వెళ్లి సమస్యను త్వరితగతిన పరిష్కరించవచ్చని అన్నారు. దీని ద్వారా అంతరాయాల సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఎస్ఈ తెలిపారు.

బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

గణేశ్‌నగర్, ఆగస్టు 29: శాతవాహన విశ్వవిద్యాలయంలోని బోధనేతర సిబ్బంది తమ డిమాండ్ల సాధనకు గురువారం ఎస్‌యూ పరిపాలన విభాగం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలన్నారు. పాలక మండలిలో బోధనేతర సిబ్బందికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఈహెచ్‌ఎస్‌ను అమలుపర్చాలని కోరారు. అనంతరం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది సంఘం అధ్యక్షుడు వై.కిషోర్, పి.ప్రసాద్, భీమయ్య, టి.రాజేశ్వరి, నర్సయ్య, ఫసియుద్దీన్, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షులు సంతోష్, మారుతి, శ్రీకాంత్, జగన్, మాధురి, శేఖర్ పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న బోధనేతర సిబ్బంది

కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ఎప్పుడు..?

» పెరుగుతున్న డ్రాపౌట్స్

» ఆకలితో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు


కథలాపూర్ జూనియర్ కళాశాల

కథలాపూర్, ఆగస్టు 29: మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థిని సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న మారుమూల తుర్తి గ్రామం నుంచి ప్రతీదినం వస్తుంది. అక్కడి నుంచి ఉదయం ఏడు గంటలకు ఒకే ఒక బస్సు ఉండడంతో ఉరుకులు పరుగుల మీద కళాశాలకు చేరుకుని పాఠాలు వినాల్సి ఉంటుంది. సాయంత్రం నాలుగు గంటల దాకా భోజనం లేకుండానే నీరసం వచ్చినా పాఠాలపైనే శ్రద్ధ పెట్టాల్సిన పరిస్థితి. ఇది కళాశాలలో చదువుతున్న ఆ విద్యార్థిని సమస్యే కాదు సుమారు 400 మంది ఎదుర్కొంటున్న ఇబ్బందికరమైన దుస్థితి. ఇంటి నుంచి భోజనం తెచ్చుకోలేక, కళాశాలలో మధ్యాహ్న భోజనం లేక ఆకలితో అలమటించాల్సిన దైన్య స్థితి.

● దూర ప్రాంతాల నుంచి..

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు చదువుకునేందుకు బస్సులు, ఆటోల్లో వస్తుంటారు. కళాశాలలో తరగతులు ఉదయం 9 గంటలకే ప్రారంభమవుతున్న నేపథ్యంలో హడావుడిగా విద్యార్థులు చేరుకుంటారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఇళ్ల నుంచి ఉదయం 7 గంటలకే లేచి కనీసం ఇళ్ల వద్ద అల్పాహారం కూడా చేయకుండా వస్తుంటారు. సాయంత్రం దాకా భోజనం లేని కారణంగా నీరసంతో పాఠాలు వినలేని పరిస్థితి ఎదురవుతోంది. ఈ కారణంగా కొందరు విద్యార్థులు కళాశాల చదువులను అర్థాంతరంగానే మానేస్తున్నారు. ఈ క్రమంలో ఏటేటా డ్రాపవుట్స్ పెరిగిపోయి విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోందని అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కళాశాలలో 400 మంది విద్యార్థులు చదువుతుండగా ప్రతీదినం వంద మంది విద్యార్థులు గైర్హాజరవుతున్నారు. గత బీఆర్ఎస్ సర్కారు 2018లో ఈ సమస్యను అధిగమించడానికిగాను కళాశాలల్లోనూ పాఠశాలల్లో మాదిరిగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ హామీని అమలు చేయలేదు. ఓ స్వచ్ఛంద సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని భోజనం పెట్టాలని ప్రతిపాదించినా హామీ నెరవేరలేదు. కనీసం కొత్తగా కొలువైన సర్కారు మధ్యాహ్న భోజనం అమలు చేస్తుందనే ఆశతో విద్యార్థులు నిరీక్షిస్తున్నారు.



హోటల్‌లో భోజనం చేస్తున్నా..

నిజామాబాద్ జిల్లా కమ్మరిపల్లి మండలం కోనాపూర్ నుంచి కళాశాలలో చదువుకునేందుకు వస్తున్నా. ఏడు గంటలకు తప్పితే మరో బస్సు లేక పోవడంతో ఉదయం 9 గంటలకు కళాశాలకు చేరుకుంటున్నా. ఇంటి వద్ద భోజనం చేయలేని పరిస్థితి ఉన్నందు వల్ల కథలాపూర్‌లో హోటల్‌లో మధ్యాహ్నం భోజ నం చేసి కళాశాలలో తరగతులకు హాజరవు తున్నా.

- హరికృష్ణ, బైపీసీ ఫస్టియర్



దూర భారంతో అవస్థలు ..

ప్రతీదినం బస్సులో సుమారు 15 కిలో మీటర్ల దూరం ప్రయాణించి కళాశాలకు చేరుకుంటున్నా. ఆకలితో అలమటించి పాఠాలు వింటున్నా. చదువుకోవాలనే ఆసక్తి ఉండడం వల్ల ఇబ్బందులు ఎదురవుతు న్నప్పటికీ కళాశాలకు వస్తున్నా. రాత్రికి ఇంటికి చేరుకున్నాకే భోజనం చేయాల్సి వస్తోంది. అధికారులు, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

- కోలకాని గంగోత్రి, తుర్తి



విద్యార్థినుల సంఖ్య తగ్గుతోంది..

ప్రభుత్వం కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రవేశ పెట్టి అమలు చేస్తే విద్యార్థులు డ్రాపవుట్స్ కావడానికి ఆస్కారం ఉండదు. భోజనం పెడితే విద్యార్థుల్లో శారీరక, మానసిక శక్తి పెరుగుతుంది. ప్రధానంగా కళాశాలలో విద్యార్థినుల సంఖ్య తగ్గుతోంది. సర్కారు భోజనం ఏర్పాట్లు చేస్తే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయి.

- రాజేశ్, కెమిస్ట్రీ లెక్చరర్

క్రీడల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల అర్బన్, ఆగస్టు 29: విద్యతో పాటు, క్రీడల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో ని స్థానిక మినీ స్టేడియంలో జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక ఉల్లాసం, మానసిక ధృడత్వం తోపాటు, స్నేహభావం పెంపొందుతుందన్నారు. క్రీడలకు పూర్వవైభవం తెచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తుందన్నారు. దీని ద్వారా క్రీడా పాలసీ అమలుకు మార్గం సుగమం అవుతుందన్నారు. ప్రతిజ్ఞ అనంతరం క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ రాంబాబు, బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, జిల్లా అధికారులు భోనగిరి నరేష్, సాయి బాబా, కమిషనర్ సమ్మయ్య, జిల్లా క్రీడల అధికారి రవి, టీఎన్జీవో బాధ్యులు బోగ శశిధర్, రాజేందర్, నాగేందర్ రెడ్డి, రవిబాబు, నాయకులు పాల్గొన్నారు.

కొడిమ్యాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్న పాఠశాలలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధ్యాన్ చంద్ చిత్ర పటానికి ఉపాధ్యాయులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంతక ముందు విద్యార్థులకు వాలీ బాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యారాలు విజయేంద్ర, పీడీ రాజమల్లయ్య, ఉపాధ్యాయులు హమీదుల్లాఖాన్, విజయలక్ష్మి, సంపత్, క్రాంతికుమార్, అంజయ్య, విమల, మోహనమ్మ, అఫ్రోజ్, మన్మధరెడ్డి, రాజ్‌కుమార్, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయికల్: విద్యతో పాటు క్రీడా రంగాల్లో విద్యార్థులు, యువత రాణించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, అడ్వకేట్ మచ్చ శేఖర్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు పారిపెల్లి గంగాధర్, బత్తిని భూమయ్య, ఆకు రాజేందర్‌లను ఘనంగా సన్మానించారు. వాలీబాల్ యువ క్రీడాకారులకు రెండు వాలీబాల్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ జడ్‌సి మ్యాకల రమేష్, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, బాస్కెట్ బాల్ రాష్ట్ర స్థాయి క్రీడాకారులు లయన్స్ వాసం ప్రసాద్, దాసరి గంగాధర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వరశర్మ, గంగరాజం, లక్కాడి రాజరెడ్డి, వాలీబాల్ పాల్గొన్నారు.

గొల్లపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో గురువారం విశ్వ విఖ్యాత హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి ముఖ్య అతిథిగా హాజరై కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులతో కలిసి ఆటలు ఆడి ఉత్సాహపరిచారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ ఏనుగు మల్లయ్య, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్నన ఎమ్మెల్యే, అధికారులు

మల్యాల: మండల కేంద్రంలోని వాగ్దేవి విద్యాసంస్థలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పోకల నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా పెటా అధ్యక్షుడు, ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్ విశ్వప్రసాద్‌ను మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు సన్మానించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

మల్యాల, ఆగస్టు 29: మండలంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను గురువారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ మేరకు పలు గ్రామాలకు చెందిన 197 మందికి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ తిరుపతి వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం



ప్రమాణస్వీకారం చేసిన ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు

జగిత్యాల అర్బన్, ఆగస్టు 29: జగిత్యాల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయంలో గురువారం జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య కార్యవర్గ సంఘ బాధ్యులు ప్రమాణస్వీకారం నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పూటూరి నవీన్‌కుమార్, బొడ్ల రాజు, కోశాధికారిగా పెద్ది శ్రీనివాస్‌లచే జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు నూతన ఆర్యవైశ్య సంఘ కమిటీని ఘనంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ తాజామాజీ గౌరవాధ్యక్షుడు అధ్యక్షుడు సురేష్, సంఘ పూర్వ బాధ్యులు శ్రీనివాస్, సుధాకర్, సత్తయ్య, కిషన్ తదితరులున్నారు.

ముగిసిన మండల స్థాయి ఆటల పోటీలు

మల్యాల, ఆగస్టు 29: తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి బాలికలు, బాలురు అండర్-14, అండర్-17 ఆటల పోటీలు ముగిశాయి. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలకు చెందిన 200మంది క్రీడాకారులు పాల్గొనగా ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో పోటీలలో పాల్గొంటారని ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్ విశ్వప్రసాద్ తెలిపారు. ఈ పోటీలలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పత్తెం శ్రీనివాస్ పీఈటీలు అంజయ్య, బాబాలక్ష్మీ, గంగసాగర్, శ్రీనివాస్, రమేష్, శ్రీకాంత్, నవీన్, బాణేశ్, మహేష్, సాయి పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

మల్యాల, ఆగస్టు 29: మల్యాలలోని శ్రీవాగ్దేవి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని పులి నక్షత్ర రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ పోకల నరేశ్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో నిర్వహించిన పోటీలలో జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. అలాగే వ్యాసరచనలో బుర్ర వర్షిణి, చిత్రలేఖనం పోటీలలో సి ద్దెంకి అక్షయ మొదటి, ద్వితీయ స్థాయిలో ప్రతిభ చాటగా రాష్ట్ర స్థాయిలో వచ్చే నెల 2న ముచ్చింతల్‌లో పోటీలు ఉంటాయని అన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను విద్యాసంస్థల ఉపాధ్యాయులు అభినందించారు

వార్డు విభజన సక్రమంగా నిర్వహించాలి

కోరుట్ల రూరల్, ఆగస్టు 29 : గ్రామ పంచాయతీ లలో వార్డు విభజన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి, ఆర్డీవో అనంద్ కుమార్ మండల స్థాయి అధికారులకు సూచించారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వార్డు విభజన ఓటరు నమోదు ఆన్‌లైన్ ప్రక్రియన్ ఆర్డీఓ పరిశీలించారు. ఆన్‌లైన్‌లో నమోదు వివరాలను ఆర్డీవో అనంద్‌కుమార్ గ్రామస్థాయి అధికారులకు వివరించారు. వార్డు విభజనను సక్రమంగా నిర్వహించి ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం ఉండకుండా చూసుకోవాలన్నారు. ఎంపీడీవో రామకృష్ణతో పాటు వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఘన సన్మానం

మెట్‌పల్లి, ఆగస్టు 29(ఇబ్రహీంపట్నం): జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు క్రీడకారులను గురువారం మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ క్రీడా కారులు గాజెల్లి హర్షిని, దేవిశ్రీ ప్రసన్న, లక్ష్మీనర్సు, కోచ్ అల్ రౌండర్ గంగాధర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్య క్షులు ఇల్లెందుల శ్రీనివాస్, సెక్రటరీ గుండా రాకేష్, నాయకులు నాంపల్లి వేణు గోపాల్, చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మల్లాపూర్, ఆగస్టు 29 : ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవని మండల వైద్యాధికారి వాహిని సూచించారు. గురువారం మండలంలోని సంగేమ్‌శ్రీరాంపూర్, సాతారం గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజలకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో రామ్‌మోహన్, హెల్త్‌అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్‌ఎంలు సుశీల, పద్మ, హేమలత, ఆశలు పాల్గొన్నారు.

హైడ్రా పనితీరుపై మత్స్య కార్మికుల హర్షం

మల్లాపూర్, ఆగస్టు 29 : చెరువులు, కుంటలను అక్రమంగా కబ్జా చేయడం వలన మత్స్యకార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన హైడ్రా పనితీరు తమకు ఉపాధి లభిస్తుందని తెలం గాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఫిషర్‌మెన్ ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చెరువులు, కుంటలను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి చేపట్టిన హైడ్రా వల్ల గ్రామాల్లోని చెరువులు, కుంటలు అభివృద్ధిలోకి మత్స్య కార్మికులను అదుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

రేషన్‌కార్డు లేని రైతుల ఆన్‌లైన్ నమోదు

కథలాపూర్, ఆగస్టు 29 : రేషన్ కార్డు లేకుండా రు. 2 లక్షల లోపు రుణమాఫీ కాని రైతుల వివరాలను ఈ నెల 30 నుంచి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్టు ఏఓ యోగిత ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ ప్రక్రియ కొనసాగిస్తామని చెప్పారు. రైతులు తమ ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా, రుణమాఫీ రేషన్ కార్డు అఫిడవిట్, రుణమాఫీ పత్రం జిరాక్స్ కాపీలు తీసుకురావాలని కోరారు.

'దళితుల్లో కులగణన తర్వాతే వర్గీకరణ అమలు చేయాలి'

జగిత్యాల అర్బన్, ఆగస్టు 29: దళితుల్లో కులగణన చేసిన తర్వాతే శాస్త్రీయంగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని, ఉపకులాలకు అన్యాయం చేయాలని చూస్తే మరో పోరాటానికి సిద్ధం అవుతామని ఎస్సీ ఉపకులాల పోరాట సమితి ఉపాధ్యక్షులు రాయిల లక్ష్మీనర్సయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగలు, మాదిగ ఉపకులాలు చేసిన సుదీర్ఘ పోరాటం వల్లనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం అయ్యిందన్నారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించడాన్ని తమ సంఘ పక్షాన స్వాగతిస్తున్నామన్నారు. ఎస్సీ ఉపకులాలను మాల, మాదిగలతో కలపొద్దని, దళితుల్లో అత్యంత వెనుకబడ్డ ఉపకులాలను ఏవర్గంలో చేర్చి, 5శాతం రిజర్వేషన్‌లు కేటాయించాలన్నారు. ఉపకులాలకు కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి వెంటనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి బాధ్యులు గడ్డం మధు, గడ్డం అంజయ్య, పిల్లిట్ల లక్ష్మయ్య తదితరులున్నారు.

ఆరోగ్యకరమైన అలవాట్లతో వ్యాధుల నిర్మూలన

● ఎన్‌సీడీ జిల్లా ప్రోగ్రాం అధికారిణి అర్చన

కథలాపూర్, ఆగస్టు 29 : ఆరోగ్యకరమైన అలవాట్లతో వ్యాధులను నిర్మూలించుకోవచ్చని దీంతో అసంక్రమిక వ్యాధులను శాశ్వతంగా నిర్మూలించుకోవచ్చని ఎన్‌సీడీ జిల్లా ప్రోగ్రాం అధికారిణి అర్చన పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని మూడో వార్డు (ఇస్లాంపుర)లో అసంక్రమిక వ్యాధులైన మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్, అధిక రక్త పోటు స్క్రీనింగ్ శిబిరం నిర్వహించగా పర్యవేక్షించారు. శిబిరంలో 70 మందికి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సింధూజ, ఎన్‌సీడీ సూపర్‌వైజర్ శ్యామ్, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ శ్రీధర్, సునిత, మమత, శిరీష, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

కోరుట్ల రూరల్, ఆగస్టు 29 : సెప్టెంబర్ 2వ తేదీ నుంచి మండల స్థాయి క్రీడల నిర్వహణకు ఏర్పాట్లను పూర్తి చేయాలని ఎంఈవో నరేశం పీఈటీ, ఉపాధ్యాయులకు సూచించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో గురువారం మండల స్థాయి పీఈటీలు, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి క్రీడల నిర్వహణపై పలు సూచనలు సలహాలను అందించారు. సెప్టెంబర్ 2న అండర్ 14 నుంచి 17 ఏళ్ల బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, 3న అండర్ 14 నుంచి 17 ఏళ్ల బాలురకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, 4న అండర్ 14 నుంచి 17 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు అశోక్ 9948765002, విజయ్ 9951518737 నంబర్‌లకు ఫోన్ చేసి సంప్రదించాలని నరేశం తెలిపారు. ఈ సమావేశంలో బాలుర పాఠశాల ప్రదానోపాధ్యాయుడు అడ్లగట్ట శ్రీనివాస్ పీడీలు విజయ్, శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, గీతా, శ్రీలతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి : విప్ అడ్లూరి

పెగడపల్లి, ఆగస్టు 29 : మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన శ్రీరాం అంజయ్య గుండె పోటుతో కరీంనగర్‌లోని ఆసుపత్రిలో చేరగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ గురువారం రాత్రి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

సమ్మేళనం విజయవంతం చేయాలి

మెట్‌పల్లి, ఆగస్టు 29(ఇబ్రహీంపట్నం): వచ్చే నెల 1న పట్టణంలోని విఆర్‌ఎం గార్డెన్‌లో నిర్వహించనున్న సమరసతా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ సమితి కన్వీనర్ బెజ్జారపు మురళి కోరారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకమాత అహల్య బాయ్ హోల్కర్ జన్మించి 300 ఏళ్ల సందర్భంగా శతాబ్ద ఉత్సవాలు నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. ఇందులో భాగంగా సమరసతా సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఈ సమ్మేళనానికి మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు, సామాజిక సమరసతా రాష్ట్ర మహిళ కన్వీనర్ రుక్మిణి విశిష్ట అతిథిలుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కుల, మత భేదం లేకుండా అందరు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుకారాం, గంగాధర్, శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే

కొడిమ్యాల, ఆగస్టు 29 : మండలంలోని నల్లగొండ గ్రామ శివారులో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్డును గురువారం సాయంత్రం చొప్పదండి ఎమ్మెల్యే డా.. మేడిపల్లి పరిశీలించారు. ఈ నెల 27న గుంతల మయంగా మారిన ప్రదాన రహదారి శీర్షికన ఆంధ్రజ్యోతి మినీలో ప్రచురితమైన కథనానికి ఎమ్మెల్యే స్పందించారు. దెబ్బతిన్న రోడ్డును వెంటనే మరమ్మతు చేయాలని సంబందిత ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెజిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు ముత్యం శంకర్, నాయకులు కమలాకర్‌రెడ్డి, రాజు ఉన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

కొడిమ్యాల, ఆగస్టు 29 : మండలంలోని చెప్యాల గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం గంగాధర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిం చారు. 85 మందికి నేత్ర పరీక్షలు చేశారు. వీరిలో 35 మందికి ఆప రేషన్ అవసరం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు లయన్ వడ్లకొండ బుచ్చిరాములు, గంగాధర లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ శ్రీరాం శ్రవన్, జోన్ చైర్మన్ లయన్ గుర్రం బాపురెడ్డి, ప్రధాన కార్యదర్శి లయన్ పోలు సమ్మయ్య, ఉపాధ్యక్షుడు లయన్ శంకర య్య, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ లయన్ ఉడుత శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్యకర్తలు పార్టీకి పునాదులు

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిషన్‌రెడ్డి

కొడిమ్యాల, ఆగస్టు 29 : కార్యకర్తలు బీజేపీకి పునాదులు అని కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండల బీజేపీ అధ్యక్షుడు రేకులపల్లి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కిషన్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబరు 2 నుంచి ప్రారంభమవుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతానికి కార్యకర్తలు పట్టుదలతో కృషి చేయాలన్నారు. ప్రతి బూతులో 250మందికి తక్కువ కాకుండ సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు రేకులపల్లి రవీందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, రాజేశం, నర్సింహారెడ్డి, గౌతంరెడ్డి, రఘు పతిరెడ్డి, రమణాచారి, సాయిబాబా ఉన్నారు.

రుణమాఫీ చేయాలంటూ రైతుల ఆందోళన



మెట్‌పల్లిలో రహదారిపై రైతుల రాస్తారోకో



మేడిపల్లి జాతీయ రహదారిపై బైఠాయించిన రైతులు

మెట్‌పల్లి, ఆగస్టు 29(ఇబ్రహీంపట్నం): ప్రభుత్వం వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గురువారం అఖిల పక్ష రైతులు మహాధర్నా చేపట్టారు. మెట్‌పల్లి, కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన ఆయా గ్రామాలకు చెందిన రైతులు మార్కెట్ యార్డు నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీగా వచ్చి పాత బస్టాండ్‌లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలువురు రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు కొర్రీలు పెడుతున్నారని ఆరోపించారు. బేషరతుగా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా దొడ్డు రకం వడ్లకు 500 బోనాసు ఇవ్వాలని కోరారు. రైతు ప్రభుత్వం అని చెపుతూ రైతులను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని అన్నారు. దాదాపు 2 గంటలు సేపు బైఠాయించడంతో పట్టణంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆర్డీవో శ్రీనివాస్ అక్కడకు చేరుకుని సముదాయించి సమస్య పరిష్కారం అయ్యేల ఉన్నతాధికారులతో మాట్లాడుతానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు, రైతు సంఘం నాయకులు, పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మేడిపల్లి : ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ రైతులు జాతీయ రహదారిపై ధర్న నిర్వహించారు. పంటల రుణమాఫీ రూ 2 లక్షలు వెంటనే అమలు చేయాలని, రైతు భరోసా, ధాన్యానికి బోనస్ తదితర హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల వద్దకు తహసీల్దారు, మండల వ్యవసాయ అధికారి వచ్చి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెలుతామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించి అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు.

కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ధశరథరెడ్డి, నారాయణరెడ్డి, ధర్మారెడ్డి, తిరుపతిరెడ్డి, తిరుపతిరెడ్డి, రవిందర్‌రెడ్డి, శేఖర్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి

జగిత్యాల అర్బన్, ఆగస్టు 29: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని జగిత్యాల బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. పట్టణంలోని స్థానిక 1వ వార్డులో గురువారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా నివాస గృహాల మధ్య ఉన్న స్థలాల్లో వర్షపు నీరు నిలవడం, అపరిశుభ్రంగా ఉన్న డ్రైనేజీలను పరిశీలించారు. వెనువెంటనే పారి శుధ్య సిబ్బందితో డ్రైనేజీలను శుభ్రంచేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రతి వార్డులో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. గృహాల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో చెత్తచెదారం లేకుండా యజమానులు చూసుకోవాలని సూచించారు. ఆమె వెంట కమిషనర్ సమ్మయ్య, వార్డు కౌన్సిలర్ కూసరి అనిల్, మున్సిపల్ ఏఈ అనిల్, శరణ్‌తేజ, సానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు, వర్క్‌ఇన్స్‌పెక్టర్‌లు పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

కబ్జా నుంచి బండలింగాపూర్ చెరువును కాపాడాలి

అధికారులకు వినతి పత్రం అందజేసిన గ్రామస్థులు

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 29 : మండలంలోని బండలింగాపూర్ గ్రామ శివారులోని చెరువును కబ్జా దారుల నుంచి కాపాడాలని అధికారులను గ్రామస్థులు కోరుతున్నారు. గురువారం గ్రామాభివృద్ధి కమిటీ నాయకులు ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, రెవెన్యూ డీటీ రాజు మహ్మద్, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొలు సుకట్టు చెరువుగా పేరు గాంచిన గ్రామ చెరువు కింద చుట్టు గ్రామాల సుమారు రెండు వేల ఎకరాల పంట సాగుకు నీరు అందుతుందన్నారు. చుట్టున్న గ్రామాలకు తాగు, సాగుతో పాటు చెరువులను నింపడంతో గొలుసుకట్టు చెరువుగా పేరువచ్చిందన్నారు. కొందరు కబ్జా దారులు చెరువు కింద ఉన్న భూమిని కబ్జా చేసుకుంటున్నారన్నారు. చెరువు భూమిని కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని కాపాడాలని అధికారులకు వినతి పత్రం అందజేసి సమస్యను వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చెప్యాల రాజం, వైస్ చైర్మన్ అంగరి గంగాధర్, ఖాదర్, మహేందర్, ముదం శివయ్య, ముస్కరి శంకర్, బొందకాడి రాజేందర్, జిల్లా నారాయణ, కాసబైన పోశయ్య, మామాడి నరేందర్, బద్దం రాజారెడ్డి, ఎర్రగల్ల అంజయ్య, గున్నాల గంగాధర్, నర్సయ్య, కృష్ణ, పాల్గొన్నారు.



డీటీకి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు



చైర్మన్ రాజును సన్మానిస్తున్న జువ్వాడి నర్సింగరావు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 29: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్, పాలక వర్గం పని చేయాలని కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా బొరిగం రాజు, వైస్ చైర్మన్‌గా వెంకట్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీ కారం చేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ పాలకవర్గం నిత్యం రైతులకు అండగా ఉంటూ రైతు సమస్యలను పరిష్కరించాలన్నారు. నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయని ఘనుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అని విమర్శించారు.

అందుకు ఉదహారణ బొరిగం రాజు అన్నారు. రాజుకు ఇచ్చిన హామీ ప్రకారం మార్కెట్ కమిటీ చైర్మన్ చేశానన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెఎన్ వెంకట్, టీజేఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంతి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు పోనకంటి చిన్న వెంకట్, పెంటా లింబాద్రి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

రాయికల్, ఆగస్టు 29: మండలంలోని భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పని చేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు సరోజన, శైలజ, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజగోపాల్‌ను ఘనంగా సన్మానించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు బొల్లె చిన్న య్య, సంజయ్ కుమార్, వేణుగోపాల్, సురేష్, కమారొద్దీన్, హుస్సేన్ పాల్గొన్నారు.

●రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో గురువారం ప్రఖ్యాత తెలుగు కవి, రచయిత, భాషా శాస్త్రవేత్త గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిగుడు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేశారు. పాఠశాల కరస్పాండెంట్ జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్ : తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మండలంలోని వెల్లుల్ల, జగ్గసాగర్, మెట్లచిట్టాపూర్ గ్రామాల్లోని ప్రమోగిల్లు పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలోని తెలుగు పండితులతో పాటు ప్రయోగిల్లు వలంటీర్స్‌లకు మెమొంట్‌లను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, సుజాత, రమేష్, కార్తీక్, ప్రయోగిల్లు వాలంటీర్స్ పాల్గొన్నారు.

కొడిమ్యాల : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో గురువారం వ్యవహారిక బాషా ఉద్యమ నాయకుడు గిడుగు వెంకట రాంమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ లావణ్య ఉపాధ్యాయుల రాంమూర్తి చిత్ర పటానికి పూల మాలలు వేశారు. విద్యార్థులు, ఆటపాటలతో పాటుగా నృత్యాలు చేశారు. తెలుగు భాషా ఉపాధ్యాయులు సౌజన్య, సత్యానందం పాల్గొన్నారు.



వ్యాయామ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

జగిత్యాలరూరల్ : జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ క్రీడలను నిర్వహించి క్రీడాస్ఫూర్తిని, తెలుగు భాషా విశిష్టతను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మన్ రామకృష్ణ, కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపల్ రాజేందర్, వెంకటరమేష్, ఫిజికల్ డైరెక్టర్ సాయి చంద్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.